# భారతావని 'వికసిత్' భారత్ కు నాంది పలికేందుకు చేస్తున్న అమృత కాల యాత్రను ప్రశంస

న్యూఢిల్లీ, అక్టోబర్ 6:జైపూర్‌లో బుధవారం సుపరిపాలనపై 2–రోజుల ప్రాంతీయ సదస్సును ప్రారంభిస్తూ, కేంద్ర శాస్త్ర ఉ సాంకేతిక, ప్రధానమంత్రి కార్యాలయం (ఖఓా), సిబ్బంది, ప్రజా సమస్యలు/ఫిర్యాదులు, పింఛన్లు, అణుశక్తి మరియు రోదసి శాఖల సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) డాక్టర్ జితేంద్ర సింగ్ భారతదేశం 'వికసిత్' భారత్ ను ప్రారంభించేందుకు అమృత్ కాలం వైపు సాగిస్తున్న ప్రయాణాన్ని ప్రశంసించారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో, భారత్ "విక్షిత్" భారత్‌గా ఆవిర్భవించే దశకు చేరుకుంటోందని, డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ గత తొమ్మిదేళ్ల కాలంలో వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడానికి సమర్థవంతంగా పునాది వేశామని, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఇప్పుడు దేశం 'వికసిత్' భారత్ గా ఆవిర్భవించే దశకు చేరుకుంటోందని అన్నారు.

పౌరులకు సుపరిపాలన మరియు మెరుగైన సేవల బట్వాడా / పంపిణీ కోనం నవ్య సాంకేతిక పరిజ్ఞానాన్నిఅవలంభించడానికి మోడీ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. ఈ పద్ధతులకు విస్తృత ప్రచారం కల్పించి ఎక్కువమంది భాగస్వాములు అయ్యేటట్లు చూడాలి. తద్వారా ఇతరులు కూడా వీటిని అనుకరించగలరని మంత్రి అన్నారు. ఆశావహ జిల్లాలు, గతిశక్తి మరియు కోవిడ్ వ్యాక్సిన్ వంటిఉత్తమ అలవాట్లు కొన్ని ఇతరులకు ఆదర్శంగా మారాయని, ఇతర దేశాలు కూడా వీటిని ఉదాహరిస్తున్నాయని ఆయన అన్నారు.

దేశ పౌరులకు డిజిటల్ సాధికారత కల్పించడం ద్వారా "గరిష్ట పాలన – కనిష్ట ప్రభుత్వం' విధానం వాస్తవరూపం దాల్చిందని కేంద్ర మంత్రి అన్నారు. శాస్త్ర ఉ సాంకేతికత, మౌలిక సదుపాయాలు, పౌరుల సాధికారతలో పురోగతివల్ల పడుతున్న పెద్ద పెద్ద అడుగుల్లో భారతావని ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతోంది" అని కేంద్ర మంత్రి అన్నారు.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, 'మన పౌరులను సాధికారులను చేయాలనే దృష్టితో 'ఆత్మ నిర్భర్ భారత్ (భారతావని స్వావలంబన) నిర్మాణం దిశగా మనం ఈ ప్రయాణం ప్రారంభించాం. అంతేకాక వరుస చివరలో ఉన్న వ్యక్తి శ్రేయస్సును కూడా వదలకుండా ప్రగతి ఫలాలు అతనికి అందేలా చూడాలి' అని అన్నారు.

"ప్రధాని మోదీ తరచూ ఉద్బోధిస్తున్నట్లుగా– మన పౌరులకు సాధికారత కల్పించడం అంటే మన దేశంలోని ప్రతి వ్యక్తికి ఆరోగ్య సంరక్షణ, విద్య మరియు ఉపాధి వంటి ప్రాథమిక అవసరాలు అందుబాటులో ఉండేలా చూడడం. ప్రతి పౌరుడు, ప్రభుత్వ ఉద్యోగి తమ పూర్తిసామర్థ్యం మేరకు పనిచేసే అవకాశం ఉన్న వాతావరణాన్ని సృష్టించడం అని కూడా దీని అర్థం, "అని ఆయన అన్నారు.

"సుపరిపాలనపై నిర్వహిస్తున్న ప్రాంతీయ సమావేశాలు ఉభయతాంకంగా, ఉమ్మడి ప్రయోజనకారిగా ఉండే జ్ఞానం, అలవాట్ల మార్పిడికి ముఖ్యమైన వేదికగా పనిచేస్తాయి. జ్ఞానం మరియు అభ్యాసాలను బదిలీ చేయడానికి ఒక ముఖ్యమైన వేదికగా పనిచేస్తాయి. పౌరులు కేంద్రకంగా పనిచేసే అధికారుల బృందాలను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేసి, దేశ అభివృద్ధిలో సత్వర పురోగతి సాధించడానికి వారి సామర్థ్యాన్ని పెంపొందించాలి'' అని ఆయన అన్నారు.

సిటిజన్ సెంట్రిసిటీతో కూడిన అధికారుల బృందాలను ఏర్పాటు చేసి, దేశం అభివృద్ధిలో వేగంగా పురోగతి సాధించడానికి ప్రతి జిల్లాలో వారి సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి, "అని ఆయన అన్నారు.

పరిపాలనా సంస్కరణలు ప్రజా ఫిర్యాదులు/సాధకబాధకాల శాఖ (ఆంఖీఖఉ) గత 9 సంవత్సరాలలో 24 ప్రాంతీయ సమావేశాలను నిర్వహించింది, ఒక్క 2022లోనే ఐదు జరిగాయి. ఈ సమావేశాలు భారతదేశం ఆమూలాగ్రములో ఏర్పాటు చేయడం జరిగింది. లేహ్ నుండి శ్రీనగర్ నుండి భోపాల్ నుండి బెంగుళూరు నుండి తిరువనంతపురం నుండి ముంబై వరకు, షిల్లాంగ్, కోహిమా మరియు ఇటానగర్ వరకు సమావేశాలను నిర్వహించడం జరిగింది.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, 300 ఉత్తమ అభ్యాసాల సంకలనాన్నిఆంఖీఖఉ వెలువరించిందన్నారు. దీనిని అన్ని ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలు అమలు చేస్తాయి. ఇది 'హోల్ ఆఫ్ గవర్నమెంట్' మరియు 'హోల్ ఆఫ్ సైన్స్' విధానాన్ని నొక్కి చెప్తుంది.

ప్రజాస్వామ్యంలో ఫిర్యాదుల పరిష్కారం అత్యంత ముఖ్యమైన అంశం అని ప్రధాని మోడీ నొక్కిచెప్పారని, డాక్టర్ జితేంద్ర సింగ్ అంటూ, 2014లో అఖఉఖీంఓూను ప్రవేశపెట్టినప్పుడు దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం దాదాపు 2 లక్షల ఫిర్యాదులు నమోదయ్యాయని, ఈ రోజు మన దగ్గర దాదాపు 20 లక్షలు అంటే 10 రెట్లు ఎక్కువ. ఆంఖీఖఉ చేపట్టిన సంస్కరణల ఫలితంగా కేంద్ర మంత్రిత్వ శాఖలు/విభాగాలు ఫిర్యాదులు పరిష్కరించే సగటు సమయం 2021లో 32 రోజుల నుండి 2022లో 27 రోజులకు మరియు 2023 జనవరిలో 19 రోజులకు తగ్గుతూ వచ్చిందని వెల్లడించారు.

"ఫిర్యాదుల పరిష్కారం జరుగుతున్న తీరుపై ప్రజలకు పెరిగిన నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది" అని ఆయన అన్నారు.

స్వచ్ఛతా ప్రచారానికి ప్రధాని ఇచ్చిన పిలుపు ప్రజా ఉద్యమంగా మారిందని, ప్రజలందరూ శ్రమదానంలో స్వచ్ఛందంగా పాల్గొనాలని డాక్టర్ జితేంద్ర యంగ్ విజ్ఞప్తి చేశారు. గతంలో నిర్వహించిన రెండు ప్రత్యేక ప్రచారాలు విజయవంతం కావడంవల్ల భారత ప్రభుత్వం అక్టోబర్ 2 నుంచి అక్టోబర్ 31 వరకు ప్రత్యేక ప్రచారం 3.0 నిర్వహిస్తోందని తెలిపారు. ఈ ప్రచారంలో స్వచ్ఛతతో పాటు ప్రభుత్వ కార్యాలయాలలో అపరిష్కృత ఫైళ్లపై సంపూర్ణ దృష్టి పెడతారు.

ఇప్పుడు భారతావని రాష్ట్రాలన్నీ కలసికట్టుగా పనిచేసి గ్రామ స్థాయిలో సుపరిపాలన వాస్తవరూపం దాల్చడానికి కృషి చేయాలి. సమన్వయము, సమన్విత నిర్మాణం ద్వారా మాత్రమే అది సాధ్యమవుతుంది. "

# ఈ నెల 15వ తేదీ నుంచి శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

తిరుపతి, అక్టోబర్ 6:ఈ నెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని.. సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఊహించిన స్థాయిలో భక్తులు రాలేదని టీటీడీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు. నవరాత్రి బ్రహ్మోత్సవాలకు రద్దీ పెరిగే అవకాశం వుందని.. అందుకనుగుణంగా ఏర్పాట్లు చేస్తామన్నారు.అక్టోబర్ 19వ తేదీ గరుడ సేవ,20న పుష్పక విమానం,23వ తేదీ జరిగే చక్రస్నానంతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. సెప్టెంబర్ మాసంలో 21.01 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా..హుండీ ద్వారా 111కోట్ల 65లక్షల ఆదాయం లభించిందన్నారు. కోటి 11లక్షల లడ్డులను భక్తులకు విక్రయించామని..53.84లక్షల మందికీ అన్నప్రసాద వితరణ చేశామన్నారు. 8.94 లక్షల మంది తలనీలాలను సమర్పించారన్నారు.

# రాష్ట్రంలో బాలకృష్ణ రోడ్ షోలు.. రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్న టీటీడీపీ

హైదరాబాద్, అక్టోబర్ 6:గతవైభవన్ని నెమరువేసుకుంటూ రాష్ట్రంలో నిర్ణయాత్మకమైన శక్తిగా ఎదిగేందుకు తెలుగుదేశం పార్టీ కసరత్తు ప్రారంభించింది. 9ఏళ్ల విరామం అనంతరం సంస్థగతంగా నాయకులను నియమించి బూత్ స్థాయికమిటీలు ఏర్పాటు చేసిన టీటీడీపీ ఎన్నికల రణక్షేత్రంలోకి దూసుకువెళ్లేందుకు రాజకీయ ప్రణాళికలను రచిస్తోంది. ముందసుగా నిర్ణయించిన కార్యక్రమాలమేరకు అక్టోబర్ మొదటి వారంలో చంద్రబాబు బస్సు యాత్ర ప్రారంభించి పర్యటనలో పాల్గొనాల్సి ఉండేది.

అయితే ప్రస్తుతం చంద్రబాబు నాయుడు జ్యుడిషియల్ రిమాండ్ లో ఉండటంతో బస్సుయాత్రను తాత్కాలికంగా వాయిదా వేసి సెలబ్రేటీలతో రోడ్ షోలు నిర్వహించేందుకు టీడీపీ పోలిట్ బ్యూరో రోడ్ మ్యాప్ ను సిద్ధం చేస్తోంది. గతంలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధిని వివరిస్తూ రోడ్ షోలు నిర్వహించేందుకు పక్కా ప్రణాళికతో టీడీపీ సిద్ధం అయింది.

ఇందులో భాగంగా తెలంగాణలో నిర్వహించే రోడ్ షోల్లో పాల్గొనే బాధ్యతను శాసనసభ్యుడు, సెలబ్రేటీ నందమూరి బాలకృష్ణకు టీడీపీ అధిష్టానం అప్పగించింది. ఎన్నికల నోటిఫి?కేషన్ వెలుబడగానే బాలకృష్ణ రోడ్ షోలకు టీడీపీ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేస్తోంది. ఈ రోడ్ షోలో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని24 నియోజకవర్గాలను కలుపుతూ కూడళ్లలో రోడ్ షోలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారు.

అలాగే సినిమా నటుడు, మాజీ ఎంపీ మాగంటి మురళీ మోహన్ తెలంగాణ జిల్లాల్లో పర్యటించే ందుకు అవసరమైన ఏర్పాట్లను టీడీపీ చేస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణలోని అభిమాన సంఘాల నాయకులతో బాలకృష్ణ సమావేశాలు జరుపుతున్నారు. చంద్రబాబు రిమాండ్ నుంచి రాగానే రాష్ట్రంలో సుమారు రెండు బహిరంగ సభలు నిర్వహించేందుకు పార్టీ కార్యక్రమాలు రూపొందిస్తోంది.

ప్రధానంగా కరీంనగర్, మహబూబ్ నగర్ లో బహిరంగ సభలు నిర్వహించే అవకాశాలున్నట్లు సమాచారం. వీటితో పాటుగా 100 నియోజకవర్గాల్లో పూర్తి చేసిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని మరింత విస్తృత పరిచి గ్రామ పంచాయితీల వారిగాస్థానిక నాయకత్వంతో నిర్వహించి ఎన్నికల ప్రచారం చేసేందుకు టీడీపీ సిద్ధమైంది.

అయితే రాష్ట్రంలో బాలకృష్ణ పర్యటిస్తే తెలుగుదేశం శ్రేణిల్లో ఉత్సాహంతో పాటుగా ఓటర్లను కదిలించే అవకాశాలు అత్యధికంగా ఉన్నట్లు తెలుగుదేశం పార్టీ భావిస్తోంది. అయితే బాలకృష్ణకు తెలంగాణతో పాటుగా ఆంధ్రప్రదేశ్ లో కూడా రోడ్ షోలు నిర్వహించాల్సి ఉండటంతో ఎక్కడికక్కడ రోడ్ షోల రూట్ మ్యాప్ లను పార్టీ నాయకత్వం రూపొందిస్తోంది.

# సుమారు 5,000 కోట్ల రూపాయల విలువైన అనేక ప్రాజెక్టుల కు రాజస్థాన్లోని జోధ్ పుర్ లో శంకుస్థాపన

న్యూఢిల్లీ, అక్టోబర్ 6:రహదారులు, రైలు మార్గాలు, విమానయానం, ఆరోగ్యం మరియు ఉన్నత విద్య వంటి రంగాల లో సుమారు 5,000 కోట్ల రూపాయల విలువైన అనేక ప్రాజెక్టుల కు రాజస్థాన్ లోని జోధ్ పుర్ లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న శంకుస్థాపన చేయడం తో పాటు, వాటిని దేశ ప్రజల కు అంకితమిచ్చారు. ఆ ప్రాజెక్టుల లో ఎఐఐఎమ్ఎస్, జోధ్ పుర్ లో 350 పడకల తో కూడిన ట్రామా సెంటర్ ఎండ్ క్రిటికల్ కేయర్ హాస్పిటల్ బ్లాకు కు ప్రధాన మంత్రి – ఆయుష్మాన్ భారత్ హెల్థ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మిశన్ (పిఎమ్–ఎబిహెచ్ఐఎమ్) మ్ లో భాగం గా నిర్మాణం కానున్న 7 క్రిటికల్ కేయర్ బ్లాకు లు, జోధ్ పుర్ విమానాశ్రయం లో క్రొత్త టర్మినల్ బిల్డింగు అభివృద్ధి వంటివి కొన్ని. ఆయన ఐఐటి, జోధ్ పుర్ కేంపస్ ను మరియు రాజస్థాన్ కేంద్రీయ విశ్వవిద్యాలయం లో ఉన్నతీకరణ పూర్తి అయినటువంటి మౌలిక సదుపాయల ను దేశ ప్రజల కు అంకితం చేశారు. అనేక రహదారి అభివృద్ధి సంబంధి ప్రాజెక్టుల ను శంకుస్థాపన చేయడం తో పాటు 145 కిలో మీటర్ ల పొడవైన డెగానా – రాయ్ కా బాగ్ మరియు 58 కిమీ పొడవైన డెగానా–కుచామన్ సిటీ రైలు లైను లను వాటి డబ్లింగు పనులు పూర్తి కావడం తో దేశ ప్రజల కు అంకితం చేశారు. రెండు క్రొత్త ట్రేన్ సర్వీసుల కు శ్రీ నరేంద్ర మోదీ ఆకుపచ్చజెండా ను చూపి వాటి ప్రయాణాన్ని ప్రారంభించారు. ఆ రైళ్లు ఏవేవంటే అవి జైసల్ మేర్ ను దిల్లీ తో కలిపే రుణిచా ఎక్స్ ప్రెస్, ఇంకా మార్ వాడ్ జంక్శను ను, ఖాంబ్ లి ఘాట్ ను కలిపే ఒక క్రొత్త హెరిటేజ్ ట్రేన్.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, వీర్ దుర్గాదాస్ పుట్టిన గడ్డ కు ప్రణామాన్ని ఆచరించి, శ్రద్ధాంజలి ఘటించారు. ప్రభుత్వం చేస్తున్న నిరంతర ప్రయాసల ఫలితాల ను ఈ రోజు న ప్రారంభించుకొంటున్న ప్రాజెక్టుల ను చూసి తెలుసుకోవచ్చును అని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుల కు గాను రాజస్థాన్ ప్రజల కు అభినందనల ను తెలియజేశారు.

దేశం యొక్క పరాక్రమం, సమృద్ధి మరియు సంస్కృతి లు కానవచ్చే ప్రాచీన భారతదేశం యొక్క వైభవాన్ని రాజస్థాన్ రాష్ట్రం లో చూడవచ్చును అని ప్రధాన మంత్రి అన్నారు. ఇటీవల జోధ్ పుర్ లో జరిగిన ఎన్నో ప్రశంసలు పొందిన జి–20 సమావేశాన్ని కూడా ఆయన ఈ సందర్భం లో గుర్తు కు తెచ్చారు. సన్ సిటీ గా ప్రసిద్ధికెక్కిన జోధ్ పుర్ దేశంలోని యాత్రికులకే కాక ప్రపంచ దేశాల యాత్రికుల కు కూడా ఆకర్షణ గా నిలుస్తోంది అని ఆయన నొక్కిపలికారు. "భారతదేశం యొక్క గత కాలపు వైభవాని కి ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి రాజస్థాన్ భారతదేశం యొక్క భవిష్యత్తు కు సైతం ప్రాతినిధ్యం వహించడం ముఖ్యం. ఇది ఎప్పుడు జరుగుతుంది అంటే మేవాడ్ నుండి మార్ వాడ్ వరకు యావత్తు రాజస్థాన్ అభివృద్ధి లో క్రొత్త శిఖరాల ను అందుకొన్న ప్పుడు, ఇక్కడ ఆధునిక మౌలిక సదుపాయాలు కొలువుదీరినప్పు డూను." అని ప్రధాన మంత్రి అన్నారు.

బీకానేర్ మరియు బాడ్ మేర్ ల గుండా సాగిపోయేటటువంటి జామ్ నగర్ ఎక్స్ ప్రెస్ వే, ఇంకా దిల్లీ ముంబయు ఎక్స్ ప్రెస్ వే లు రాజస్థాన్ లోని అత్యంత ఆధునికమైన సాంకేతిక విజ్ఞానం తో జతపడ్డ మౌలిక సదుపాయాల కు ఉదాహరణలు గా ఉన్నాయని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం లో రాజస్థాన్ లో రైల్ వే లకు దాదాపు గా 9500 కోట్ల రూపాయల బడ్జెటు ను కేటాయించడమైంది. అది మునుపటి ప్రభుత్వాల సరాసరి బడ్జెటు కంటే 14 రెట్లు ఎక్కువ గా ఉంది అని ప్రధాన మంత్రి తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం 2014 వ సంవత్సరం వరకు చూసుకొంటే రాజస్థాన్ లో 600 కి.మీ. మేరకు రైలు మార్గాల విద్యుదీకరణ జరగగా, ప్రస్తుత ప్రభుత్వం గడచిన తొమ్మిది సంవత్సరాల లో ఇప్పటికే 3,700 కి.మీ. కి పైచిలుకు రైలు మార్గాల ను విద్యుదీకరించింది అని ప్రధాన మంత్రి చెప్పారు. "ఈ రైలు పట్టాల మీదుగా డీజిల్ ఇంజిన్ రైళ్ళ కు బదులు ఇప్పుడు విద్యుత్తు తో నడిచే రైళ్ళు పరుగులు పెడతాయి" అని ఆయన అన్నారు. ఇది కాలుష్యాన్ని తగ్గించడం లో సహాయకారి కావడంతో పాటుగా రాష్ట్రం లో గాలి ని స్వచ్ఛం గా కూడాను ఉంచుతుంది అని ఆయన అన్నారు. అమృత్ భారత్ స్టేశన్ స్కీము లో భాగం గా 80 కి పైగా రేల్ వే స్టేశన్ లను రాజస్థాన్ లో సరిక్రొత్త గా తీర్చిదిద్దడం జరుగుతోంది అని ప్రధాన మంత్రి అన్నారు. దేశం లో విమానాశ్రయాల అభివృద్ధి మాదిరి గానే పేదలు తరచుగా రాకపోకల ను సాగించే రేల్ వే స్టేశన్ లను పునరభివృద్ధి పరచాలని ప్రభుత్వం కంకణం కట్టుకొందని ఆయన పునరుద్ఘాటించారు. జోధ్ పుర్ రేల్ వే స్టేశన్ పునరభివృద్ధి పనుల కు శంకుస్థాపన జరిగిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

ఈ రోజు న చేపట్టిన రైలు రంగ ప్రాజెక్టు లు మరియు రహదారి రంగ ప్రాజెక్టు లు రాష్ట్రం లో అభివృద్ధి గతి కి వేగాన్ని జత చేస్తాయి అని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. రైలు మార్గాల డబ్లింగు తో రైళ్ళ లో ప్రయాణించేందుకు పడుతున్న కాలం తగ్గుతుంది అని ఆయన తెలిపారు. జైసల్ మేర్, దిల్లీ ల మధ్య రుణిచా ఎక్స్ ప్రెస్ కు, మరి అలాగే మార్ వాడ్ జంక్శన్, ఖాంబ్ లీ ఘాట్ ల మధ్య ఒక క్రొత్త హెరిటేజ్ ట్రేన్ కు ఈ రోజు న ప్రారంభోత్సవం జరపడాన్ని గురించి ఆయన ప్రస్తావించారు. ఈ రోజు న మూడు రోడ్డు ప్రాజెక్టుల కు ప్రారంభోత్సవం గురించి, అలాగే జోధ్ పుర్ విమానాశ్రయం లో క్రొత్త టర్మినల్ బిల్డింగ్ అభివృద్ధి గురించి కూడా ఆయన మాట్లాడారు. ఈ రోజు న ఆరంభించిన ప్రాజెక్టు లు క్రొత్త ఉపాధి అవకాశాల ను కూడా కల్పించడం తో పాటు గా ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ పటిష్టాని కి కూడా దోహదం చేస్తాయని శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. అంతేకాకు ండా ఈ ప్రాజెక్టు లు రాష్ట్రం లో పర్యటన రంగాని కి సరిక్రొత్త శక్తి ని కూడా ప్రసాదిస్తాయని ఆయన అన్నారు.

వైద్య విద్య లోను, ఇంజినీరింగ్ విద్య లోను రాజస్థాన్ కు ఉన్నటువంటి ప్రత్యేకమైన స్థానాన్ని ప్రధాన మంత్రి జ్ఞప్తి కి తెస్తూ, కోటా యొక్క తోడ్పాటు ను గురించి ప్రస్తావించారు; విద్య కు తోడు వైద్యం మరియు ఇంజినీరింగ్ ల నిలయం గా రాజస్థాన్ మారింది అన్నారు. ఎఐఐఎమ్ఎస్, జోధ్ పుర్ లో ట్రామా, ఇమర్ జన్సి ఎండ్ క్రిటికల్ కేయర్ సంబంధి సదుపాయాల ను అభివృద్ధి పరచడం జరుగుతుంది. మరి రాజస్థాన్ నలుమూలా ల ప్రధాన మంత్రి– ఆయుష్మాన్ భారత్ హెల్థ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మిశన్ (పిఎమ్–ఎబిహెచ్ఐఎమ్) లో భాగం గా 7 క్రిటికల్ కేయర్ బ్లాకుల ను సిద్ధం చేయడం జరుగుతోంది అని ఆయన అన్నారు. "దేశం లో అగ్రగామి సంస్థ ల సరసన ఎఐఐఎమ్ఎస్, జోధ్ పుర్ మరియు ఐఐటి, జోధ్ పుర్ లు నిలవడం చూసి నేను సంతోషిస్తున్నాను" అని ఆయన అన్నారు. "ఎఐఐఎమ్ఎస్ మరియు ఐఐటి, జోధ్ పుర్ లు వైద్య సంబంధి సాంకేతిక విజ్ఞానం రంగం లో క్రొత్త అవకాశాల విషయం లో శ్రమించడం మొదలు పెట్టాయి. రోబోల సాయం తో చేసే శస్త్ర చికిత్స లు వంటి హై–టెక్ మెడికల్ టెక్నాలజీ భారతదేశాని కి పరిశోధన మరియు పరిశ్రమ ల రంగం లో క్రొత్త శిఖరాల ను అందించనుంది. ఇది వైద్య ప్రధానమైన పర్యటన లకు కూడా ప్రోత్సాహాన్ని ఇస్తుంది." అని ఆయన అన్నారు.

"ప్రకృతి ని మరియు పర్యావరణాన్ని ప్రేమించే వ్యక్తుల కు నిలయం గా రాజస్థాన్ ఉంది" అని ప్రధాన మంత్రి అన్నారు. గురు శ్రీ జంబేశ్వర్ కి, ఇంకా శ్రీ బిష్ణోయీ కి చెందిన సముదాయాలు ఇక్కడ శతాబ్దాల తరబడి మనుగడ సాగించాయి అని ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రకటించారు. ఈ వారసత్వాన్ని ఆధారం గా చేసుకొని భారతదేశం ప్రస్తుతం యావత్తు ప్రపంచాని కి మార్గదర్శకత్వం వహిస్తున్నది అని ప్రధాన మంత్రి అన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందినటువంటి ఒక దేశం గా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ ప్రయాసల పట్ల ఆయన విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ, రాజస్థాన్ అభివృద్ధి తోనే భారతదేశం యొక్క అభివృద్ధి ముడిపడి ఉంది అన్నారు. "మనం అందరం కలిసికట్టు గా రాజస్థాన్ ను అభివృద్ధి పరచి, సమృద్ధం గా తీర్చిదిద్దాలి" అని చెప్తూ, శ్రీ నరేంద్ర మోదీ తన ప్రసంగాన్ని ముగించారు.

ఈ సందర్భం లో రాజస్థాన్ గవర్నరు శ్రీ కల్ రాజ్ మిశ్ర, కేంద్ర మంత్రులు శ్రీ గజేంద్ర సింహ్ శెఖావత్, శ్రీ కైలాస్ చౌధరి లు సహా ఇతరులు పాలుపంచుకొన్నారు.

రాజస్థాన్ లో ఆరోగ్య రంగ సంబంధి మౌలిక సదుపాయాల కల్పన ను బలపరచడం కోసం ముఖ్య ప్రాజెక్టుల కు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేశారు. అఖిల భారత వైద్య సేవ ల సంస్థ (ఎఐఐఎమ్ఎస్), జోధ్ పుర్ లో 350 పడకల తో ఏర్పాటు కానున్న ట్రామా సెంటర్ ఎండ్ క్రిటికల్ కేయర్ హాస్పిటల్ బ్లాకు మరియు ప్రధాన మంత్రి – ఆయుష్మాన్ భారత్ హెల్థ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మిశన్ (పిఎమ్–ఎబిహెచ్ఐఎమ్) లో భాగం గా రాజస్థాన్ లోని వివిధ ప్రాంతాల లో అభివృద్ధి పరచనున్న 7 క్రిటికల్ కేయర్ బ్లాకు లు ఆ ప్రాజెక్టుల లో భాగం గా ఉంటాయి. ఎఐఐఎమ్ఎస్, జోధ్ పుర్ లో ట్రామా, ఇమర్ జన్సి ఎండ్ క్రిటికల్ కేయర్ ల కోసం ఉద్దేశించిన ఏకీకృత కేంద్రాన్ని 350 కోట్ల రూపాయల కు పైచిలుకు వ్యయం తో అభివృద్ధి పరచడం జరుగుతుంది. ఈ కేంద్రం ట్రాయెజ్, రోగ నిర్ణయకారి, డే కేయర్, వార్డు లు, ప్రైవేట్ రూము లు, మాడ్యూలర్ ఆపరేటింగ్ థియేటర్ లు, ఐసియు లు, ఇంకా రక్తశుద్ధి కేంద్రం వంటి వివిధ సదుపాయాల తో కూడి ఉంటుంది. ఇది వ్యాధిగ్రస్తుల కు విభిన్న విభాగాల లో విస్తృతమైన సంరక్షణ ను అందించి గాయాలు మరియు అత్యవసర స్థితుల నిర్వహణ పరం గా ఒక సమగ్రమైన దార్శనికత ను అందిస్తుంది. యావత్తు రాజస్థాన్ లో ఏర్పాటు చేసే 7 క్రిటికల్ కేయర్ బ్లాకు లు రాష్ట్ర ప్రజల కు జిల్లా స్థాయి లో క్రిటికల్ కేయర్ సంబంధి మౌలిక సదుపాయాల ప్రయోజనాన్ని పెంపు చేయగలవు.ప్రధాన మంత్రి జోధ్ పుర్ విమా నాశ్రయం లో అత్యంత ఆధునికమై నటువంటి క్రొత్త టర్మినల్ బిల్డింగు కు కూడా శంకుస్థాపన చేశారు. మొత్తం 480 కోట్ల రూపాయల వ్యయం తో నిర్మాణం జరుపుకొనే క్రొత్త టర్మినల్ బిల్డింగు సుమారు 24,000 చదరపు మీటర్ ల క్షేత్రం లో రూపుదిద్దు కొంటుంది; రద్దీ కాలం లో 2,500 మంది ప్రయాణికుల కు సేవల ను అందించగలిగే విధం గా దీనిని తీర్చిదిద్దడం జరుగుతుంది. ఇక్కడ ఏడాది లో 35 లక్షల మంది ప్రయాణికుల కు సేవల ను అందించవచ్చును. దీనితో కనెక్టివిటీ మెరుగు పడుతుంది; అలాగే ఆ ప్రాంతం లో పర్యటన కు కూడా ప్రోత్సాహం లభిస్తుంది.ఐఐటి జోధ్ పుర్ కేంపస్ ను కూడా దేశ ప్రజల కు ప్రధాన మంత్రి అంకితం చేశారు. ఈ కేంపసు ను 1135 కోట్ల రూపాయల కు పైగా ఖర్చు తో అత్యధునాతన సౌకర్యాల తో నిర్మించడం జరిగింది. ఆధునిక పరిశోధన, నూతన ఆవిష్కరణ ల పరంగా ఉన్నతమైన నాణ్యత తో కూడిన సమగ్రమైన విద్య ను అందించడం తో పాటు మౌలిక సదుపాయాల ను సమకూర్చే దిశ లో ఇది ఒక మహత్వపూర్ణమైనటువంటి

# "వల్లలార్ యొక్కప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉండింది"- ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 6:వల్లలార్ అనే పేరు తో కూడా ప్రజలు పిలచుకొన్న శ్రీ రామలింగ స్వామి యొక్క 200 వ జయంతి సందర్భం లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగించారు

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఈ యొక్క కార్యక్రమాన్ని వల్లలార్ కు సన్నిహిత అనుబంధం ఉన్నటువంటి వడలూరు లో నిర్వహిస్తూ ఉండడం తనకు సంతోషాన్ని ఇస్తోందన్నారు. వల్లలార్ 19 వ శతాబ్దం లో ఈ భూమి మీద నడయాడిన భారతదేశం లో అమిత ఆదరణ పాత్రులైన సాధువుల లో ఒకరుగా ఉండే వారు, మరి ఆయన యొక్క ఆధ్యాత్మిక అంతర్ దృష్టి ఈనాటి కి కూడా ను లక్షల కొద్దీ వ్యక్తుల కు ప్రేరణ ను అందిస్తోందని ప్రధాన మంత్రి అన్నారు. "వల్లలార్ యొక్క ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉంది'' అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. ఆయన యొక్క ఆలోచనల ను మరియు భావాల ను ఆధారం గా చేసుకొని అనేక సంస్థ లు పాటుపడుతున్నాయి అని శ్రీ నరంద్ర మోదీ స్పష్టం చేశారు.

"మనం వల్లలార్ ను స్మరించుకొంటూ ఉన్నామంటే అప్పుడ మనం ఆయన చాటిచెప్పినటువంటి సంరక్షణ, ఇంకా కరుణ ల భావన ను గుర్తు కు తెచ్చుకొంటున్నట్లే" అని ప్రధాన మంత్రి అన్నారు. సాటి మానవుల పట్ల దయ ను కలిగి ఉండడం అనేది అన్నింటి కంటే ఎంతో ప్రధానమైన విషయం అని వల్లలార్ నమ్మే వారు అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. ఆకలి బాధ ను రూపుమాపడమే ఆయన సూచించిన అతి ప్రధానమైన తోడ్పాటు మరియు నిబద్ధత అని ప్రధాన మంత్రి నొక్కి పలికారు. "ఒక మనిషి ఖాళీ కడుపు తో పరుండడం ఆయన కు అమితమైన వేదన ను మిగిల్చేది. పస్తు ఉన్న వ్యక్తి కి ఆహారాన్ని అందించడం అనేది దయాభరితం అయినటువంటి పవిత్ర కార్యాల లో అత్యంత గొప్పది అని ఆయన విశ్వసించారు'' అని శ్రీ నరేంద్ర మోదీ చెప్పారు. "పంటలు ఎండపోయినప్పుడల్లా నేను కూడా కృశించిపోయే వాడి ని" అని చెప్పిన వల్లలార్ మాటల ను ప్రధాన మంత్రి ఉదాహరించారు. ప్రభుత్వం ఆయన ఆదర్శాల కు కట్టుబడి ఉందని శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కోవిడ్ మహమ్మారి చుట్టుముట్టిన కాలం లో పరీక్షాత్మక స్థితుల లో 80 కోట్ల మంది తోటి భారతీయుల కు ఆహార పదార్థాల ను ఉచితం గా అందించడం ద్వారా వారి కి గొప్ప ఉపశమనాన్ని కలిగించిన సంగతి ని గురించి ఆయన ప్రస్తావించారు.

నేర్చుకోవడానికి మరియు చదువుకోవడానికి ఉన్న శక్తి పట్ల వల్లలార్ లో గల విశ్వాసాన్ని గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, ఒక గురువు గా ఆయన తన ఇంటి తలుపుల ను ఎల్లవేళలా తెరచి ఉంచారు, ఆయన లెక్కలేనంత మంది కి దారి ని చూపారు అని ప్రధాన మంత్రి అన్నారు. కురళ్ కు లెక్కపెట్టలేనంత మంది ఆదరణ లభించేటట్లు గా చేయడం మరియు ఆధునిక పాఠ్యక్రమాని కి ప్రాధాన్యం ఇవ్వడంలో వల్లలార్ చేసిన కృషి ని శ్రీ నరేంద్ర మోదీ ప్రముఖం గా పేర్కొన్నారు. యువజనులు తమిళం లో, సంస్కృతం లో మరియు ఆంగ్లం లో పట్టు ను సంపాదించాలి అని వల్లలార్ కోరుకొన్నారు అని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. గడచిన తొమ్మిది సంవత్సరాల లో భారతదేశం లో విద్య కు సంబంధించిన మౌలిక స్వరూపం లో పరివర్తన ను తీసుకొని రావడం కోసం ప్రభుత్వం చేసిన ప్రయాసల ను గురించి ప్రధాన మంత్రి వివరించారు. మూడు సుదీర్ఘమైన దశాబ్దాల అనంతరం భారతదేశం అమలు లోకి తెచ్చుకొన్న జాతీయ విద్య విధానాన్ని గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఈ విధానం నూతన ఆవిష్కరణల పై, పరిశోధనల పై మరియు అభివృద్ధి పై దృష్టి ని కేంద్రీకరిస్తూనే యావత్తు విద్య రంగానికి సంబంధించిన స్వరూపం లో మార్పుచేర్పుల ను తీసుకు వస్తోంది అని ప్రధాన మంత్రి తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాల లో రికార్డు సంఖ్య లో ఏర్పాటు చేసిన విశ్వవిద్యా లయాలు, ఇంజినీరింగ్ కళాశాలలు, వైద్య కళాశాలల ను గురించి ఆయన చెప్తూ, యువతీ యువకులు ప్రస్తుతం వారి వారి స్థానిక భాషల లో చదువుకొంటూ వైద్యులు గాను, ఇంజినీర్ లుగాను ఎదగవచ్చును అని వివరించారు. ఈ పరిణామం యువత కు అనేక అవకాశాల ను ప్రసాదిస్తుంది అని ఆయన అన్నారు.

"సామాజిక సంస్కరణ ల విషయాని కి వస్తే వల్లలార్ తాను జీవించిన కాలం కంటే ఎంతో ముందున్నారు" అని ప్రధాన మంత్రి అన్నారు. దైవం పట్ల వల్లలార్ కు ఉన్న దృష్టికోణం మతం, కులం మరియు వర్గం అనే అడ్డంకుల కు అతీతం గా వ్యాపించింది అని ఆయన అన్నారు. బ్రహ్మాండం లోని ప్రతి ఒక్క అణువు లోను దివ్యత్వాన్ని వల్లలార్ చూశారు. ఈ దైవీయ సంబంధాన్ని గుర్తించి, మనస్సు లో పదిల పరచుకోవలసింది గా మానవ జాతి కి ఆయన విజ్ఞప్తి చేశారు అని ప్రధాన మంత్రి అన్నారు. ఒక సమ సమాజం ఏర్పాటే లక్ష్యం గా వల్లలార్ ప్రబోధాలు ఉన్నాయి అని, అటువంటి మహానుభావుని కి శ్రద్ధాంజలి ని ఘటించే వేళ లో 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, ఇంకా సబ్ కా ప్రయాస్' పట్ల తనకు ఉన్ననమ్మకం మరింత బలపడుతుంది అని ప్రధాన మంత్రి నొక్కి పలికారు. మహిళ లకు చట్ట సభల లో సీట్ లను ప్రత్యేకిస్తున్నటువంటి 'నారీ శక్తి వందన్ అధినియమ్' ఆమోదాన్ని పొందాలి అనేటటువంటి ఆశీర్వాదాన్ని వల్లలార్ ఇచ్చి ఉండి ఉంటారన్న నమ్మకాన్ని ప్రధాన మంత్రి వ్యక్తం చేశారు. వల్లలార్ రచనల లోని సీదాసాదాతనాన్ని ప్రధాన మంత్రి ప్రముఖం గా పేర్కొంటూ, అవి చదవడాని కి వాటిలోని మర్మాన్ని గ్రహించడాని కి సులభం గా ఉన్నాయని; అంతేకాక జటిలం అయినటువంటి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని సరళమైన మాటల లో తెలియ జేస్తున్నాయి అని ప్రధాన మంత్రి అన్నారు. భారతదేశం యొక్క సాంస్కృతిక జ్ఞానం లో కాలాని కి స్థానాని కి తగినట్లుగా ఉండే వివిధత్వం మహనీయులైన సాధువులు అందించిన ప్రబోధాల సామాన్య సూత్రం తో ముడిపడి ఉంది అని, అది ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ తాలూకు సామూహిక ఆలోచన లు బలాన్ని ఇస్తోందని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. ఈ శుభ సందర్భం లో, వల్ల లార్ యొక్క ఆదర్శాల ను నెరవేర్చడం కోసం తాను కంకణం కట్టుకొన్నట్లు ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. వల్లలార్ అందించిన ప్రేమ, దయ మరియు న్యాయం తాలూకు సందేశాన్ని వ్యాప్తి చేయాలంటూ ప్రతి ఒక్కరి కి ప్రధాన మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగిస్తూ, "ఆయన హృదయాని కి దగ్గర గా ఉండినటువంటి రంగాల లో మనం అందరం కష్టించి పని చేయడాన్ని కొనసాగించెదము గాక. మన పరిసర ప్రాంతాల లో ఏ ఒక్క వ్యక్తి కూడ ఆకలి తో బాధపడకుండా జాగ్రత తీసుకొందాం, రండి. ప్రతి ఒక్క చిన్నారి నాణ్యమైన విద్య ను అందుకొనేటట్లుగా పూచీపడదాం రండి'' అన్నారు.

# సీఎం బ్రేక్ ఫాస్ట్ ను ప్రారంభించిన కలెక్టర్



నిజామాబాద్, అక్టోబర్ 6: సర్కారు బడుల్లో చదువుకుంటున్న చిన్నారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహారం పథకాన్ని శుక్రవారం జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావుతో కలిసి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అట్టహాసంగా ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ లైన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్, జెడ్పి చైర్మన్, ఎమ్మెల్యే, నగర మేయర్ తదితరులు సైతం చిన్నారులతో కలిసి సహపంక్తిలో కూర్చుని అల్పాహారం తిన్నారు. విద్యార్థుల కోసం వండిన పదార్థాలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

పాఠశాల పని దినాల్లో ప్రతి రోజూ మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన బ్రేక్ ఫాస్ట్ అందించాలని, శుచి శుభ్రత పాటించాలని నిర్వాహకులకు సూచించారు. చిన్నారులను కలెక్టర్ ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రతిరోజూ క్రమం తప్పకుండా బడికి వస్తూ చక్కగా చదువుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం ఐదు ప్రభుత్వ పాఠశాలల్లో తొలి విడతగా సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అమలులోకి తేవడం జరిగిందని తెలిపారు. ఈ పథకం ద్వారా 1250 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. వారంలో ఆరు రోజుల పాటు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు అల్పాహారం అందిస్తారని కలెక్టర్ తెలిపారు. రుచికరమైన, నాణ్యతతో కూడిన, పోషక విలువలు కలిగిన బ్రేక్ ఫాస్ట్ విద్యార్థులకు అందించేలా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, జిల్లా విద్యా శాఖ అధికారి దుర్గాప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్ బీ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# జమ్ము & కశ్మీర్ డెమోక్రటిక్ ఫ్రీడం పార్టీని నిషేధించిన భారత ప్రభుత్వం

న్యూఢిల్లీ, అక్టోబర్ 6:చట్ట వ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం (యూఏపీఏ)–1967లోని సెక్షన్ 3(1) ప్రకారం, 'జమ్ముఐకశ్మీర్ డెమోక్రటిక్ ఫ్రీడమ్ పార్టీ'ని (జేకేడీఎఫ్‌పీ) 'చట్టవిరుద్ధమైన సంస్థ'గా భారత ప్రభుత్వం ప్రకటించింది. ఈ సంస్థ 1998 నుంచి దేశ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటోంది. ఈ పార్టీ సభ్యులు భారతదేశంలో వేర్పాటువాదం, ఉగ్రవాద చర్యలను ప్రోత్సహిస్తున్నారు. ప్రజలను రెచ్చగొట్టడం ద్వారా కశ్మీర్‌ను ప్రత్యేక ఇస్లామిక్ రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు, ఇది భారతదేశ సార్వభౌమాధికారం, భద్రత, సమగ్రతకు విఘాతం కలిగిస్తుంది. ఈ సంస్థపై యూఏపీఏ 1967, ఐపీసీ 1860, ఆయుధాల చట్టం 1959, రణ్‌బీర్ శిక్షాస్మృతి 1932లోని వివిధ సెక్షన్ల కింద చాలా క్రిమినల్ కేసులు నమోదయ్యాయి.


సుప్రసిద్ధ రచయిత్రి
శ్రీమతి గోవిందరాజుల సీతాదేవి స్మారకంగా
విశాలాక్షి సాహిత్య మాస పత్రిక నిర్వహిస్తున్న
మినీ కథల పోటీ
మొదటి బహుమతి ₹3000/-
ద్వితీయ బహుమతి ₹2000/-
తృతీయ బహుమతి రూ. 5000/-
(కథకు రూ. 1000/- వంతున 5 మందికి)

- కథ 500 పదాలు మించకూడదు
- మినీ కథ కాబట్టి కొత్తగా రాయండి
- పాత కథలు, తిరిగొచ్చిన కథలు పంపకండి
- అంశం తెలుగుదనం, తెలుగు జీవనంతో ముడిపడి ఉంటే చాలు
- విశాలాక్షిలో ప్రచురణ జరుగుతాయి
- హామీపత్రం విడిగా రాయాలి
- మెయిల్ / వాట్సప్ లకు అనుమతి లేదు
- పోస్టు / కొరియర్ ద్వారానే పంపాలి
- విశాలాక్షి ద్విదశాబ్ది ఉత్సవాల్లో బహుమతి ప్రధానం ఉంటుంది

స్పాన్సర్
శ్రీమతి గోవిందరాజుల సుభద్రాదేవి
కథలు చేరవలసిన చివరి తేది 11-10-2023
రచనలు పంపవలసిన చిరునామా
VISALAKSHI MASA PATHRIKA
D.No. 27-5-487, Padmavathi Nagar,
Balaji Nagar Ext,Nellore - 524002.
Cell : 800 856 2742

